07-02-2025
శుక్రవారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 145 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

JB
జయభేరి



స్థానిక ఎన్నికలకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ పార్టీ పక్కా వ్యూహాన్ని సిద్ధం చేసుకుంటోంది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం అయ్యారు. కులగణనతో పాటు పలు పథకాలు అమలు చేస్తున్నందున అన్నింటినీ ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలన్నారు. రెండు వారాల్లో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నందున అందులో ప్రజల్లోనే.. గ్రామాల్లో ఉండాలని సూచించారు. స్థానిక ఎన్నికల్లో అత్యధికం ఏకగ్రీవం అయ్యేలా చూసుకోవాలని ఎమ్మెల్యేలకు రేవంత్ రెడ్డి సూచించారు.

# ఏకగ్రీవాలకు ప్రాధాన్యం ఇవ్వండి

జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 6:

స్థానిక ఎన్నికలకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ పార్టీ పక్కా వ్యూహాన్ని సిద్ధం చేసుకుంటోంది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం అయ్యారు. కులగణనతో పాటు పలు పథకాలు అమలు చేస్తున్నందున అన్నింటినీ ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలన్నారు. రెండు వారాల్లో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నందున అందులో ప్రజల్లోనే.. గ్రామాల్లో ఉండాలని సూచించారు. స్థానిక ఎన్నికల్లో అత్యధికం ఏకగ్రీవం అయ్యేలా చూసుకోవాలని ఎమ్మెల్యేలకు రేవంత్ రెడ్డి సూచించారు. గ్రామాలకు అవసరమైన అభివృద్ధి పనులు ఉంటే సీసీరోడ్లు, ఆలయాలు, ఇతర పనులకు సంబంధించి నిధుల కోసం సంబంధిత మంత్రుల్ని కలవాలని సూచించారు. కులగణన చట్టబద్ధం అయినా అవకపోయినా. నియోజకవర్గ స్థాయిలో నలభై రెండు శాతం పదవులు బీసీలకు కేటాయించేలా బాధ్యతను ఎమ్మెల్యేలు తీసుకోవాలన్నారు. పార్టీలో చేరిన వారితో కలిసి పని చేయాలని.. సమన్వయం తెచ్చుకోవాలని సూచించారు. కులగణన, ఎస్సీ వర్గీకరణను ఆయా వర్గాల్లో విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రయత్నించాలని సూచించారు. ఓ భారీ బహిరంగసభను కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారు. స్థానిక ఎన్నికలు ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తున్నాయి. కులగణన చేసి బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని అనుకున్నారు. అయితే

...మిగతాది 2 లో

# కాంగ్రెస్‌ను చీల్చి చెండాడిన మోదీ



జయభేరి, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6

రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యావాద తీర్మానంలో మాట్లాడారు ప్రధాని మోదీ మాట్లాడారు. కాంగ్రెస్‌ను మోదీ చీల్చి చెండాడారు. రిజర్వేషన్ల పేరుతో దేశ ప్రజలను మళ్లీ విభజించేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందన్నారు. ఎలాంటి గొడవలు లేకుండా దేశం లోని పేదలకు తమ ప్రభుత్వం 10 శాతం రిజర్వేషన్లు కల్పించిందన్నారు మోదీ. రాజ్యాంగ నిర్మాల అంబేద్కర్‌ను కాంగ్రెస్ నేతలు జీవితాంతం అవమానించారని అన్నారు ప్రధాని మోదీ.
అంబేద్కర్ పేరు వింటే కాంగ్రెస్ నేతలకు చిరాకని, అందుకే ఆయనకు భారతరత్న ఇవ్వలేదన్నారు. ఇప్పుడు జై భీమ్ నినాదాలతో కపటనాటకాలు ఆడుతున్నారని అన్నారు.కాంగ్రెస్ నుంచి సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్ ఆశించడం పెద్ద తప్పు అని, ఎందుకంటే ఇది వారి ఆలోచన, అవగాహనకు మించినదని మోదీ అన్నారు. కాంగ్రెస్ లాంటి పెద్ద పార్టీ ఒక కుటుంబానికి అంకితం అయిందని, అటువంటి పరిస్థితిలో అందరి మద్దతు, అందరి అభివృద్ధి సాధ్యం కాదన్నారు. బీజేపీకి మొదటి ప్రాధాన్యత దేశమేనని, దేశ ప్రజలు మూడోసారి తమకు అవకాశం ఇచ్చారన్నారు.తమకు దేశమే అన్నింటికన్నా ముఖ్యం అని అన్నారు. మా విధానాలు, కార్యక్రమాలలో నిరంతరం దేశానికి సేవ చేయడానికి ప్రయత్నించామని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ హయాంలో ప్రతిదానిలోనూ బుజ్జగింపు ఉండేదని, ప్రతిదానిలోనూ బుజ్జగింపు రాజకీయాలు ఉన్నాయని విమర్శించారు.
మా ప్రభుత్వం ఎస్సీఎస్టీ చట్టాన్ని బలోపేతం చేయడం ద్వారా దళిత, గిరిజన సమాజ గౌరవం, భద్రత పట్ల తన నిబద్ధతను ప్రదర్శించిందన్నారు. నేడు, కులతత్వ విషాన్ని వ్యాప్తి చేయడానికి చాలా ప్రయత్నాలు జరుగుతున్నాయని, మూడు దశాబ్దాలుగా ఉభయ సభలకు చెందిన OBC ఎంపీలు OBC కమిషన్‌కు రాజ్యాంగ హోదా ఇవ్వాలని ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూనే ఉన్నారన్నారని, కానీ అది తిరస్కరణకు గురవుతుందన్నారు.దివ్యాంగుల సంక్షేమం కోసం తాము ఒక ప్రణాళికను రూపొందించడమే కాకుండా దానిని క్షేత్రస్థాయిలో కూడా అమలు చేశామని ప్రధాని మోదీ అన్నారు. లింగమార్పిడి సమాజం హక్కులకు సంబంధించి, దానికి చట్టపరమైన రూపం ఇవ్వడానికి ప్రయత్నించామని వివరించారు. భారతదేశ అభివృద్ధి ప్రయాణంలో మహిళా శక్తి సహకారాన్ని ఎవరూ కాదనలేరన్నారు.

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరితో కేటీఆర్ బృందం భేటీ

జయభేరి, న్యూఢిల్లీ:

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు గురువారం నాడు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసి వినతిపత్రం అందజేసారు. జాతీయ రహదారి 368బి సూర్యాపేట నుండి సిరిసిల్ల వరకు ప్రపోజల్ను వేములవాడ నుండి కోరుట్ల వరకు విస్తరించాలని విజ్ఞప్తి చేసారు. విస్తరణ వల్ల ఈ రహదారి వెంబడి ఉన్న తెలంగాణలోని ప్రముఖ దేవాలయాలు - వేములవాడ, కొండగట్టు, ధర్మపురి - మరింత అనుసంధానమవుతాయి. అలాగే, నేషనల్ హైవే 63కి

...మిగతాది 2 లో





## బోగస్ పాస్ పుస్తకాలు.. రిజిస్ట్రేషన్లపై దృష్టి పెట్టాలీ

- 2019కు ముందు నీరు చెట్టు కింద ఉన్న నిధులు సుమారు రూ. 900 కోట్లు క్లియర్
- విద్యుత్ ఛార్జీలు పెంపు లేదు.. డీఆర్సీ మీటింగ్‌లు రెగ్యులర్‌గా పెట్టాలీ
- కేబినెట్ సమావేశం లో ఉన్నతాధికారులకు సిఎం స్పష్టమైన ఆదేశాలు

జయభేరి, అమరావతి, ఫిబ్రవరి 06

సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ సమావేశం గురువారం అమరావతిలో జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలు చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. అలాగే పలు కీలక ఆదేశాలను ఈ సందర్భంగా ఉన్నతాధికారులకు సీఎం ఇచ్చినట్లు సమాచారం. 2019కు ముందు నీరు చెట్టు కింద ఉన్న నిధులు సుమారు రూ. 900 కోట్లు క్లియర్ చేయాలంటూ ఉన్నతాధికారులకు సిఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అలాగే 2019కి ముందున్న ఇళ్ళ బకాయిలు కూడా క్లియర్ చేయాలిని సూచించారు. ఈ బకాయిల కోసం పలువురు కార్యకర్తలు, నాయకులు మన చుట్టు తిరుగుతున్నారని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. అలాగే ఇన్‌ఛార్జ్ మంత్రులు.. జిల్లాలకు వెళ్ళినప్పుడు వీటిపై దృష్టి సారించాలని ఆదేశించారు.ఇక ఈ సమావేశంలో రెవిన్యూపై సుదీర్ఘ చర్చ జరిగింది. ఎవరైనా పనుల కోసం వచ్చినప్పుడు వారికి తేలికగా పనులు అయ్యే విధంగా చూడాలని మంత్రులకు సూచించారు. అదే విధంగా బోగస్ పాస్ పుస్తకాలు, రిజిస్ట్రేషన్లపై మంత్రులు, అధికారులు దృష్టి పెట్టాల్సిన అవశ్యకతను ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నొక్కి చెప్పారు. అలాగే రెనువబుల్ ఎనర్జీలో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారన్ని చెప్పారు. ఈ నేపథ్యంలో మనం గ్రౌండింగ్ మీద దృష్టి పెట్టాల్సి ఉందన్నారు. అనంతపురం జిల్లాలో కస్టమ్స్ విభాగం.. ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటుపై దృష్టి పెట్టమని వెల్లడించారు.మన అధికారులకు

...మిగతాది 2 లో



## అసెంబ్లీకి రాను.. ఏం చేసుకుంటారో చేసుకోండి


జయభేరి, విజయవాడ, ఫిబ్రవరి 6:

కూటమి ప్రభుత్వం హయాంలో అప్పులు పెరుగుతున్నాయే తప్ప ప్రజలకు జరిగిన మేలు ఏం లేదని చెబుతూ ప్రెస్‌మీట్ పెట్టిన జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు చేస్తున్న అప్పులు, తప్పులు కారణంగా రాష్ట్రం ప్రతిష్ట దిగజారుతుందని అన్నారు. ఈ అప్పులతో తన సంపద పెంచుకుంటున్న చంద్రబాబు ప్రజలను గాలికి వదిలేశారని ఆరోపించారు. ఇలాంటి వ్యక్తికి మళ్లీ ప్రజలు ఎందుకు ఓటు వేస్తారని ప్రశ్నించారు. అందుకే తాము అధికారంలోకి వస్తున్నామని చెప్పానని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కార్యకర్తలను పట్టించుకోలేకపోయానని ఈసారి కచ్చితంగా కార్యకర్తలను పట్టించుకుంటామని జగన్ హామీ ఇచ్చారు. వారిని చంద్రబాబు పెడుతున్న బాధలు చూసిన తర్వాత అండగా ఉండాలని నిర్ణయించామన్నారు. ఎలాంటి తప్పులు లేకపోయిన వారిపై కేసులు పెట్టి జైల్లో పెడుతున్న వారితో కార్యకర్తలకు సెల్యూట్ చేయించడంలో తప్పేముందని ప్రశ్నించారు. అలా చేయకుండా చట్టపరంగా చర్యలు

...మిగతాది 2 లో

## ప్రజల పాలిట అభయహస్తం కాదు భస్మాసుర హస్తం

- వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి, ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. మాజీ మంత్రి హరీష్ రావు



జయభేరి, హైదరాబాద్:

లబ్ధిదారుల జాబితాలో తన పేరు లేదని గ్రామసభలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ములుగు జిల్లా, బుట్టాయిగూడెంకు చెందిన కుమ్మరి నాగయ్య (నాగేశ్వర్ రావు) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. పట్టించుకోవాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తుంటే, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు ముఖం చాటేస్తే, ఆ కుటుంబానికి ధైర్యం చెప్పింది బిఆర్ఎస్ పార్టీ. నాగయ్యకు మంచి వైద్యం అందించి, ప్రాణాలు కాపాడేందుకు ములుగు జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ ఎంతో ప్రయత్నించింది. కానీ దురదృష్టవశాత్తు నాగయ్య ప్రాణాలు వదిలారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. తన చావుతోనైనా అర్హులైన పేదలకు పథకాలు ఇవ్వాలని

...మిగతాది 2 లో

## పరీక్షాకాలం..
## ఒకవైపు టెన్షన్.. ఇంకోవైపు అటెన్షన్...

2 లో

jayabheridaily.com
ప్రభాత జయభేరి

# పరీక్షాకాలం.. ఒకవైపు టెన్షన్.. ఇంకోవైపు అటెన్షన్...

మరో నెల రోజుల్లో 10వ తరగతి 12వ తరగతి మెయిన్ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో పరీక్షలు రాసే విద్యార్థి విద్యార్థినుల మనసుల్లో టెన్షన్ మొదలవుతుంది. ఈ దశలో ఎలా చదవాలి ఒత్తిడిని ఎలా జయించాలి ఈ నెల రోజుల్లో విద్యార్థులు ఎలా ఒక ప్రణాళికలను తయారు చేసుకోవాలి అనే విషయాలపై "జయభేరి" అందిస్తున్న ధారవాయిక సమగ్ర విశ్లేషణ కడారి శ్రీనివాస్ కలం ద్వారా జాలువారిన సిరా చుక్కల పద సంపద...



జయభేరి, హైదరాబాద్ :

పదవ తరగతి 12వ తరగతి విద్యార్థి విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ లో మార్చి 1వ తేదీ నుంచి పదవ తరగతి పరీక్షలు జరగనున్నాయి. అలాగే తెలంగాణలో మార్చి 5వ తేదీ నుంచి 10వ తరగతి పరీక్షలు జరగనున్నాయి. అలాగే 12వ తరగతి పరీక్షలు కూడా జరగనున్న నేపథ్యంలో విద్యార్థులు ఎలా ప్రణాళికలు తయారు చేసుకోవాలని విషయంపై విద్యార్థులు ఒకవైపు తల్లిదండ్రులు ఇంకోవైపు పిల్లలపై ఒత్తిడి పెంచే విధంగా ప్రతి కుటుంబంలో ఈ సమస్య ఎదురవుతూ ఉంటుంది. ఇక్కడ మనం ఒక విషయాన్ని ఆలోచించుకోవాలి. పదవ తరగతి పరీక్షైన 12వ తరగతి పరీక్షైన లైఫ్ డిసైడింగ్ పాయింట్ కాని కాదు. ముందు ఈ విషయాన్ని తెలుసుకుని విద్యార్థిని విద్యార్థులు క్రమబద్ధంగా ఒక ప్రణాళికను ఏర్పాటు చేసుకొని చదవాల్సి ఉంటుంది. టెస్టింగ్ అంటేనే ఈనాటి విద్యార్థిని విద్యార్థుల్లో భయం ఆందోళన కష్టం అన్న అనుమానం భయం వారి ముఖాల్లో స్పష్టంగా కనిపిస్తుంది. పబ్లిక్ ఎగ్జామ్స్ అంటేనే విద్యార్థిని విద్యార్థులు చాలా కంగారుపడుతూ ఉంటారు. ఇలాంటి టెన్షన్ నియంత్రణకు తల్లిదండ్రులు మార్గాలు చూపెట్టి పిల్లలకు ఓదార్పును అందించాలి.

**పరీక్షలకు ఎలా సిద్ధం కావాలి...!?**

**టెస్ట్ బుక్ చివర్లో కొన్ని ప్రశ్నలు ఉంటాయి అవి చదువుకుంటే దాదాపు పరీక్షల్లో వచ్చే ప్రశ్నలను అర్థం చేసుకొని రాయగలిగే అవకాశం ఉంటుంది. తరగతి పాఠ్యపుస్తకాల పాఠ్యాంశం చివరలో కచ్చితంగా కొన్ని ప్రశ్నలు ఉంటాయి విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులు కచ్చితంగా అవి నేర్పేలా చూడాలి. వాటిపై అవగాహన పెంచే విధంగా వారితో మమేకమైపోతూ వారిని బట్టి బట్టి విధంగా చదువు అని చెప్పకుండా వారితో మమేకమవుతూ మాట్లాడుతూ పాఠ్యాంశాలు వెనుక ఉన్న ప్రశ్నలకు సమాధాలను రాబట్టాలి. ఇలా చేస్తే విద్యార్థిని విద్యార్థులకు ప్రశ్న పత్రం చూస్తే భయం ఆందోళన పరీక్ష అంటే ఒకలాంటి గుబులు అనేది తొలగిపోతుంది. అలాగే మార్కులను దృష్టిలో పెట్టుకొని ఎస్సే క్యూస్షన్స్ షార్ట్ క్యూస్షన్స్ ఏవేవి ఎలా ఉంటాయి అనేవి ముందుగానే ప్రణాళిక చేసుకొని వాటికి తగ్గట్టుగా సమయాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని సమయాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలి.**

చదువుతోపాటు ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు వీటిని ఎలా ఎదుర్కోవాలి.

ముందు ప్రతి ఇంటిలోని తల్లిదండ్రులు మొదటి బాధ్యతను తీసుకోవాలి. పరీక్షల సమయం వచ్చినప్పుడు చదువు అని ఒత్తిడిని తీసుకొస్తూ వారిపై అధికమైన భారాన్ని వేయకూడదు. వారికి కావలసిన వారికి ఇష్టమైన పనులను చేస్తూ వారితో మమేకమైపోతూ ర్యాంకు రాకపోయినా పర్వాలేదు సంతోషంగా ఉన్నప్పుడే చదువు అంటూ వారికి మానసిక ఉల్లాసాన్ని కలిగించే విధంగా మాట్లాడాలి. ఇంట్లో నీ భార్యాభర్త తగువులు ఆడకుండా పరీక్ష సమయంలో ఇంట్లో వాతావరణం ప్రశాంతంగా ఉండేటట్టుగా చూసుకోవాలి.

కార్పొరేట్ విద్యా వ్యవస్థలో ఒత్తిడి అలవాటైపోయిన నేపథ్యంలో పరీక్షల సమయంలో ఒక ఫోబియా విద్యార్థుల మనసులు మొదలవుతుంది. దీని ద్వారా పిల్లలు మానసిక ఒత్తిడికి గురవుతూ గంటల తరబడి చదవడం బట్టి పట్టడం దీని ద్వారా పిల్లల్లో ఒత్తిడి మొదలైపోయి తాను చదివింది మరిచిపోవడం జరుగుతూ ఉంటుంది. అందుకనే కొంతమంది పిల్లలు చదువుతున్నాము కానీ గుర్తుకు రావడం లేదు అంటూ చెప్పడం మనం గమనిస్తూ ఉంటాం. అలాగే మెమొరీ పవర్ తక్కువగా ఉంది అనే విధంగా ఉపాధ్యాయులు వారిపై కామెంట్ చేయడం పిల్లలు మానసికంగా ఒత్తిడి పెంచడానికి కారణాలు అవుతాయి. ఇలాంటి పిల్లలకు మొదట తల్లిదండ్రులు ప్రశాంత వాతావరణము కలిగించి పిల్లలని సహజంగా చదువుకునేలా అలవాటు చేయాలి. అలాగే ఉపాధ్యాయులు వారిని ఒత్తిడికి గురి చేయకుండా పాఠ్యపుస్తకంలోని ప్రశ్నావళిని చూపిస్తూ అక్కడ ఉన్న ప్రశ్నలను ఒకరి ద్వారా ఒకరికి అర్థమయ్యేలా విద్యార్థులతో ముఖాముఖి ఏర్పాటు చేస్తే పిల్లల్లో ఆ ప్రశ్నలు అంటే భయం తొలగిపోతుంది.

**ఉపాధ్యాయులు విద్యార్థులు పరీక్షలకు ఇంకా నెల రోజులు సమయం ఉన్న నేపథ్యంలో ఖచ్చితంగా పాఠ్యపుస్తకంలోని ప్రశ్నలను అవలీలగా సమాధానాలు చెప్పే విధంగా ప్రణాళికలను తయారు చేసుకోవాలి. విద్యార్థులు ఉపాధ్యాయులు డిస్కర్షన్ ఎక్కువగా చేసుకొని ప్రశ్నలపై జవాబులు రాబట్టగలగాలి. ఇలా చేస్తే విద్యార్థులకు ప్రశ్నలు గుర్తుంటాయి వాటితో పాటు జవాబులు కూడా బాగా గుర్తుండిపోతాయి. అలాగే చదవలేని పిల్లలపై ఒత్తిడిని తీసుకురాకుండా వారిని ప్రత్యేకమైన దృష్టి సారించి వారిని కూడా అర్థం చేసుకోగలిగే అంతగా వారితో డిస్కషన్ చేస్తూ ప్రశ్నల పై అవగాహన పెంచాలి. ఇలా ఉపాధ్యాయులు తరగతి గదిలో చేయడం ద్వారా ఉపాధ్యాయులకు విద్యార్థులకు మధ్య మంచి ఆరోగ్యకరమైన సంబంధం ఏర్పడి చదువుకోవడానికి పిల్లలకు ప్రశాంత వాతావరణ నెలకొంటుంది. దీని ద్వారా చదివింది గుర్తుంటుంది చదివింది అర్థం అవుతుంది బట్టి పట్టకుండా సహజంగా చదువుకునే అవకాశానికి వీలవుతుంది..**

పరీక్షల సమయంలో ఎలాంటి పద్ధతులను మనం అలవర్చుకోవాలి..

పరీక్షలు అంటేనే భయాన్ని ముందుగా తీసివేసి ఒక ప్రణాళికలను ప్లాన్ చేసుకొని ముందుగా మన సమయపాలనను ఏర్పాటు చేసుకోవాలి. ఒక్కో సమయంలో ఏం చదవాలి ఎలా చదవాలి ఎన్ని గంటలు చదవాలో ముందే మన ప్రణాళికలను ఏర్పాటు చేసుకున్న విధంగా చదువుకోవాలి.. ఏకధాటిగా గంటల తరబడి చదవకూడదు. అలాగే పరీక్షలకు ఎంత సమయం ఉందో ముందు గానీ ప్రణాళికలు ఏర్పాటు చేసుకొని ఏ ఏ సబ్జెక్టు ఎన్ని రోజులు చదవాలి అంటూ ఉదయం సాయంత్రం సమయాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలి అనే టైం మేనేజ్మెంట్ ను తప్పకుండా పాటించాలి. ముఖ్యమైన ప్రశ్నలను పాఠ్యపుస్తకాల్లో ఉపాధ్యాయుడు చెప్తున్నప్పుడే రాసుకుంటాం కాబట్టి అలాంటి వాటిని ప్రణాళికల బద్ధంగా ఏర్పాటు చేసుకున్న సమయంలో వాటిని అర్థమంతమైంది గా చేసుకొని చదువుకోవాలి. ప్రశాంత వాతావరణంలో చదవడం ద్వారా మనసుకు స్వీకరించడం సులువుగా వీలవుతుంది. కాబట్టి పరీక్షా కాలం అంటే భయపడకుండా ఆందోళన పడకుండా గుబులు చెందకుండా సంతోషంతో పరీక్షల్లో విజయం సాధించాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నాను...



కడారి శ్రీనివాస్
కాలమిస్ట్, సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత
గాయకులు, సామాజిక ఉద్యమకారులు

# 5 లక్షల మంది గులాబీ

జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 6:

ఎర్రవెల్లి ఫాంహౌస్‌కు ఇటీవల జనగామ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వచ్చినప్పుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రదర్శించిన ఉత్సాహమిది. అధికారం కోల్పోయాక ఇలాంటి స్టేట్‌మెంట్లు వివిధ సందర్భాల్లో ఇచ్చారు కేసీఆర్. ఇదిగో వస్తున్నా.. అదిగో వస్తున్నా అంటూ గత ఏడాది కాలంగా ఫామ్ హౌస్‌లో నుంచి ప్రకటనలు గుప్పించి కేడర్‌లో ఉత్సాహాన్ని నింపడానికి ప్రయత్నిస్తూనే ఉన్నారు. ఆయన బయటకు రాకపోయినా కేటీఆర్, హరీశ్ రావులు ప్రజల్లో ఉంటూ పార్టీ నేతలకు అండగా ఉన్నామని భరోసా ఇచ్చే ప్రయత్నం చేస్తున్నా.. వారి మాటలను పట్టించుకోని కొందరు నేతలు ఆ పార్టీని వీడుతున్నారు. ఇలా.. బీఆర్ఎస్ పార్టీని వీడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది.ఆ క్రమంలో అధికారం కోల్పోతే ఇక ప్రజలతో, పార్టీతో పనిలేదా అని గులాబీ శ్రేణులే కేసీఆర్‌పై చిర్రుబుర్రు లాడుతున్నాయి. కనీసం అసెంబ్లీకి కూడా హాజరుకాకపోతుండటంతో ఇక కేసీఆర్ పనైపోయింది. రాజకీయాల్లో యాక్టివ్ కావటం కష్టమేనన్న అభిప్రాయానికి ఆ పార్టీ నేతలు వస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఫిబ్రవరి చివరి వారంలో భారీ బహిరంగ సభ పెడతామని ప్రకటించారు. దానికైనా కేసీఆర్ కట్టుబడి ఉంటారా లేదా అని బీఆర్ఎస్ శ్రేణులు చర్చించుకుంటున్నాయి. అయితే వారి అనుమానాలు పటాపంచలు చేస్తూ గులాబీబాస్ నిజంగానే ఫాంహౌస్ నుంచి బయటకు వచ్చే పనిలో పడ్డారంట.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రభుత్వం కోల్పోయాక తొలిసారి ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టబోతున్నట్లు పార్టీ వర్గాలు నమ్మకంగా చెప్తున్నాయి. ఏడాది పాలన తర్వాత కాంగ్రెస్ సర్కారు పాలనా వైఫల్యాలపై నిలదీసేందుకు ఆయన బయటకు వస్తున్నారంట. బహిరంగసభను తాను ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్‌లోనే నిర్వహించాలని కేసీఆర్ ఫిక్స్ అయ్యారంట. అందుకు తగిన ప్రాంగణం చూడాలని పార్టీ శ్రేణులకు ఆదేశించినట్టు తెలుస్తుంది.అధికారం కోల్పోయాక మాజీ ముఖ్యమంత్రి పాల్గొననున్న గజ్వేలు బహిరంగ సభకు 5 లక్షల మందిని సమీకరించాలి గులాబీపార్టీ టార్గెట్‌గా పెట్టుకుందంట. మెదక్ జిల్లాలోని గజ్వేలు నియోజకవర్గంలో అంతమంది పట్టే సభా స్థలి కోసం పార్టీ వర్గాలు అన్వేషిస్తున్నాయంట. ఇక గజ్వేలులోనే సభ పెట్టడానికి కారణముందంటున్నారు. 5 లక్షల మందిని సభకు తరలించడం అంటే వ్యయప్రయాసలతో కూడిన వ్యవహారమే.



అదీ ఎలాంటి పొలిటికల్ హడావుడి లేని తరుణంలో అంత మందిని సమీకరించాలంటే తడిసిమోపెడవుతుంది.వేరే చోట ఎక్కడైనా సభ పెడితే జనసమీకరణ కష్ట సాధ్యమవుతుంది కాబట్టి గజ్వేలునే సెలెక్ట్ చేశారంట. గజ్వేలు ఎమ్మెల్యేగా కేసీఆర్ మూడో సారి ప్రాతినిధ్యం వహిస్తున్నారు, అది కాక గజ్వేలుని ఆనుకొని ఉన్న సిద్దిపేట ఎమ్మెల్యేగా మాజీ మంత్రి హరీష్‌రావు ఉన్నారు. దాంతో మామాఅల్లుళ్లు ప్రాతినిధ్యం వహిస్తున్న సెగ్మెంట్ల నుంచే మెజార్టీ జనాన్ని సమీకరిస్తే .. మిగిలిన ప్రాంతాల నేతలు అటు ఇటుగా వ్యవహరించినా పెద్దగా ఫరక్ పడదన్న ముందు చూపుతోనే గజ్వేలును ఎంపిక చేశారంటఅందుకు అనుగుణంగానే సభ నిర్వహణకు గులాబీ పార్టీ కసరత్తు చేస్తోందట. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనా వైఫల్యమే అజెండాగా ఈ సభను నిర్వహించాలని కారు పార్టీ భావిస్తోంది. ఇటీవల ఫాంహౌస్‌లో మాట్లాడినప్పుడు కేసీఆర్ ప్రభుత్వం తీరును తాను ఇన్ని రోజులు మౌనంగా, గంభీరంగా చూస్తున్నాని.. తాను కొడితే మామూలుగా ఉండదని, గట్టిగా కొట్టడం తనకున్న అలవాటని డైలాగ్ వేశారు. తాను పదేళ్లు అధికారంలో ఉండి కూడా పూర్తి చేయలేని ప్రాజెక్టుల గురించి వదిలేసి సంగమేశ్వర, బసవేశ్వర పనులు ఆగిపోయాయన్నారు. SLBC, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల, కూలిన కాళేశ్వరం గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేకపోయారు. దాంతో గజ్వేలు సభలో ఆయన ఏ సబ్జెక్టులపై ఫోకస్ పెడతారన్నది ఆసక్తి రేపుతోంది.అదలా ఉంటే ఉన్నట్టుండి కేసీఆర్ బయటకు రావడం. బహిరంగ సభ పెడతాను అనడం వెనక ఉన్న వ్యూహం ఏంటన్నది చర్చనీయాంశంగా మారింది. ఓవైపు పార్టీ ముఖ్యనేతలను కేసులు వెంటాడుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలు, విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలకు సంబంధించి కేసీఆర్‌కు ఉచ్చు బిగుసుకునే పరిస్థితి కనిపిస్తుంది . . . ఇప్పటికే ఫార్ములా ఈ రేస్ కేసులో కేటీఆర్‌పై అభియోగాలు నమోదయ్యాయి. ఢిల్లీ లిక్కర్ కేసు విచారణలో ఉండగానే.. మరో లిక్కర్ స్కామ్‌లో కవిత పేరు వినిపిస్తుంది.. కేరళలో మద్యం కుంభకోణంలో సైతం కవిత ప్రమేయం ఉందని కేరళ కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు.పార్టీని నడిపిస్తున్న ముఖ్యనేతలు కేసులు, ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దాంతో అసలే వరుస ఓటముల భారంతో కుంగిపోతున్న కారు పార్టీ క్యాడర్ మరింత ఢీలా పడిపోతుంది. మరోవైపు బ్రేకులు లేకుండా కొనసాగుతున్న వలసలు కార్యకర్తలను మరింత గందరగోళంలోకి నెడుతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు అభ్యర్థులు కరువైనా ఆశ్చర్యపోనవసరం లేదంటున్నారు. అది దృష్టిలో పెట్టుకునే కేసీఆర్ కాస్త లేట్ అయినా యాక్టివ్ అవ్వాలని చూస్తున్నారంట. పార్టీ లీడర్‌ను, క్యాడర్‌ను యాక్టివ్ చేయడానికే కేసీఆర్ బహిరంగసభ ప్లాన్ అనే చర్చ నడుస్తోంది. ఎలాగైనా సరే బహిరంగ సభను సక్సెస్ చేసి పార్టీ శ్రేణుల్లో భరోసా నింపాలని కేసీఆర్ పట్టుదలతో ఉన్నారంట. మరి చూడాలి గజ్వేలు సభతో ఆయనేం సాధిస్తారో?

# అసెంబ్లీకి రాను..

తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మధ్య కాలంలో పార్టీ మారుతున్న వారిపై అడిగిన ప్రశ్నకు జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. సాయి రెడ్డి కావచ్చు వెళ్లిపోయిన వాళ్లు కావచ్చు. వెళ్లబోయే వాళ్లు కావచ్చు. ఎవరికైనా వ్యక్తిత్వం ముఖ్యమని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బెదిరింపులు, ప్రలోభాలు కామన్‌గా ఉంటాయని వాటికి నిలబడిన వాళ్లనే ప్రజలు గుర్తుపెట్టుకుంటారని అన్నారు. అలా కాకుండా వాటికి భయపడి వెళ్లిపోయిన వాళ్లను పట్టించుకోరని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఓపిక అవసరమని అన్నారు జగన్. ఇలా దేనికో ఒకదానికి లొంగిపోయి పార్టీలు వీడితే గౌరవం ఉంటుందా అని ప్రశ్నించారు. క్యారెక్టర్, క్రెడిబిలిటీ ఉండాలని అన్నారు. ఐదేళ్లు కళ్లు మూసుకుంటే గడిచిపోతాయని తర్వాత మంచి రోజులు వస్తాయన్నారు. కచ్చితంగా ఈ ప్రభుత్వం పోతుందని ధీమా వ్యక్తం చేశారు.

**అసెంబ్లీకి వెళ్లకపోతే ఏం చేసుకుంటారో చేసుకోండి**

అసెంబ్లీలో ఉన్నవి రెండు పార్టీలేనని ఒకటి అధికార పక్షం రెండోది ప్రతిపక్షం. ప్రతిపక్షంలో ఉన్నది ఒకటే పార్టీ. అలాంటి పార్టీకి ప్రతిపక్ష హోదా ఇవ్వడానికి ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు జగన్. ఈ వివాదం కోర్టులో ఉందని స్పీకర్‌కు నోటీసులు ఇచ్చినా స్పందించడం లేదని అన్నారు. ముందు ఆయన స్పందిస్తే తమ నిర్ణయం చెబుతామని అన్నారు. సభలో తగినంత సమయం ఇవ్వబోరని అందుకే వెళ్లడం లేదని అన్నారు. ప్రెస్‌మీట్‌లో కావాల్సినంత టైం ఉన్నది కాబట్టే పూర్తి వివరాలు ప్రజల ముందు ఉంచామని అన్నారు. 9 నెలల పాటు జరిగిన తప్పులు ప్రజల ముందు ఉంచామని వాటిపై అటు నుంచి సమాధానం చెప్పాలని అన్నారు. ఇలాంటి అంశాలపై చర్చలు జరగాలంటే ఎదురెదురుగా ఉంటేనే సాధ్యం అవుతుందని అనుకోవద్దని అన్నార జగన్. అసెంబ్లీకి వెళ్లకపోతే వేటు వేస్తారు కదా అన్న మాటకు ఏం చేసుకుంటారో చేసుకోమని అన్నారు జగన్. తాము అసెంబ్లీని బహిష్కరించడం లేదని వాళ్లే రావద్దని చెబుతున్నారని కొత్త పాయింట్ తీసుకొచ్చారు.

మొదటిపేజీ తరువాయి

## ఏకగ్రీవాలకు ప్రాధన్యం ఇవ్వండి

రాజ్యాంగపరమైన చిక్కులు ఉండటం వల్ల కులగణన ఆధారంగా రిజర్వేషన్ల చట్టం చేయడం సాధ్యం కాదు. అందుకే రేవంత్ రెడ్డి రాజకీయంగా రిజర్వేషన్లు ఇద్దామని సవాల్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఇతర పార్టీలు ఇంకా స్పందించలేదు. ఖచ్చితంగా రిజర్వేషన్లు ఇస్తామన్నారు కాబట్టి చట్టబద్ధంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఎస్సీ వర్గీకరణ కూడా పూర్తి చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు చేయడంతో.. ఇక వర్గీకరణ ఆధారంగా ఉద్యోగ ప్రకటనలిస్తామని ప్రభుత్వం చెబుతోంది. మొత్తం గా స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించేలా అటు కుల సమీకరణాలు.ఇటు రాజకీయ సమీకరణాలను కూడా చూసుకుని రేవంత్ రెడ్డి రంగంలోకి దిగుతున్నారు. అసంతృప్తి ఉన్న ఎమ్మెల్యేలను కూడా బహిరంగంగా మాట్లాడకుండా ట్యూన్ చేసుకుంటున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీకి చెందిన వారంతా పూర్తిగా ఎన్నికల మూడ్ లోనే ఉండనున్నారు. ఈ నెలలోనే ప్రాదేశిక, స్థానిక సంస్థల ఎన్నికలను పూర్తి చేసే అవకాశం ఉంది.

**పలువురు ఎమ్మెల్యేలు డుమ్మా**

తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ముందు హైదరాబాద్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సీఎల్పీ సమావేశమైంది. సీఎం, ఎమ్మెల్యేల ముఖాముఖిగా జరుగుతోన్న ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జీ దీప దాస్‌మున్షీ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ భేటీలో పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు రాబోయే ఎన్నికల్లో కార్యాచరణపై సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. పార్టీ అంతర్గత వ్యవహారాలతో పాటు బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణపైనా చర్చిస్తున్నారుఈ రెండు చరిత్రాత్మక నిర్ణయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేస్తున్నారు. బడ్జెట్ ప్రాధాన్యాలు, పార్టీ సంస్థాగత నిర్మాణం తదితర అంశాలపైనా కూడా చర్చ జరగనుంది. ఎస్సీ వర్గీకరణ అమలు, స్థానిక సంస్థల్లో 42శాతం సీట్లు ఇస్తామనే హామీపై ఎలా ముందుకెళ్లాలనే అంశంపై సీఎం సహా పార్టీ పెద్దలు దిశానిర్దేశం చేస్తారని తెలుస్తోంది.రాష్ట్రంలో రెండు భారీ బహిరంగ సమావేశాలు పెట్టాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఈ సభలకు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో పాటు, పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని కూడా ఆహ్వానించాలని నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ఇప్పటికే వీటిపై ఫిబ్రవరి 1న సీఎం, పలువురు మంత్రులతో సమావేశమై అనేక అంశాలపై చర్చించారు. మధ్య కాలంలో కొందరు ఎమ్మెల్యేలు మంత్రుల శైలి చర్చనీయాంశమవుతోంది. నాలుగు గోడల మధ్య పరిష్కరించుకోవాల్సిన సమస్యలు బయటికి రావడం నష్టం చేకూరుస్తుందని పార్టీ నాయకత్వం భావిస్తోంది. ఈ పరిణామాలతో అందరినీ ఏకతాటిపైకి తెచ్చేందుకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సీఎం రేవంత్‌రెడ్డి తాజాగా సమావేశం అయ్యారనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి. జిల్లాల వారీగా ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జి మంత్రులతో మాట్లాడి సమన్వయం పెరిగేలా సీఎం దిశానిర్దేశం చేస్తున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి.పార్టీ ఫిరాయించిన పది మంది ఎమ్మెల్యేలు సైతం తాజా సీఎల్పీ సమావేశానికి హాజరు కావాలని అధికారులు ఆహ్వానం పంపారు. అయినప్పటికీ వారు చివరి నిమిషంలోనూ భేటీకి హాజరు కాలేదు. పార్టీ ఫిరాయింపులకు సంబంధించిన కేసు ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఇంకా విచారణలోనే ఉండడంతోనే వారు గైర్హాజరైనట్టు తెలుస్తోంది. అంతకుముందు మీడియాతో మాట్లాడిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.. ఇది అత్యంత కీలకమైన శాసనసభాపక్ష సమావేశమని చెప్పారు. కులగణన, ఎస్సీ వర్గీకరణపై సీఎం కీలక సూచనలు చేస్తారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎమ్మెల్యేలకే బాధ్యతలు ఇచ్చారని చెప్పారు.

**ఢిల్లీకి వెళ్లనున్న సీఎం**

సీఎల్పీ మీటింగ్ తర్వాత సాయంత్రం సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీకి వెళ్లారు. వీరితో పాటు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వెళ్లనున్నారు. ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో సమావేశంకానున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్సీ వర్గీకరణ, కులగణనపై అధిష్టానానికి వివరించనున్నారు. వీటితోపాటు కాంగ్రెస్ ప్లాన్ చేసిన రెండు భారీ సభలకు ఆయన్ని ఆహ్వానించనున్నట్టు సమాచారం. బీసీ జనసభ, ఎస్సీ జనసభ అనే పేర్లతో ఈ 2 భేటీలను నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇకపోతే 2 రోజులపాటు ఢిల్లీలోనే ఉండనున్న సీఎం.. పలు కీలక అంశాలపై పార్టీ పెద్దలతో చర్చించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరితో కేటీఆర్ బృందం భేటీ

అనుసంధానం కలుగుతుంది. గతంలోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ ప్రతిపాదనలు చేసారు. మానేరు నదిపై రోడ్డుకమ్‌రైల్ బ్రిడ్జి నిర్మించాలని గడ్కరీని కేటీఆర్ బృందం కోరింది. ఈ ప్రతిపాదనలు చాలా కాలంగా పెండింగ్లో ఉన్నాయని కేంద్ర మంత్రికి తెలియజేసారు. కేంద్రమంత్రిని కలిసిన బృందంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎంపీ వినోద్ కుమార్, రాజ్యసభలో బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ సురేష్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు దామోదర్ రావు, వద్దిరాజు రవిచంద్ర, పార్థసారథి రెడ్డి తదితరులు ఉన్నారు.

## భస్మాసుర హస్తం

అధికారులకు చెబుతూ పురుగుల మందు తాగి, ఆసుపత్రి పాలైన నాగయ్య దుస్థితికి ప్రభుత్వమే కారణం. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్య. ఉన్నదాంతో కుటుంబాన్ని పోషిస్తూ జీవితం గడుపుతున్న నాగయ్య కుటుంబంలో గ్రామ సభల పేరిట నిప్పులు పోసింది కాంగ్రెస్ ప్రభుత్వం. భర్తను, తండ్రిని కోల్పోయి కన్నీరు మున్నీరు అవుతున్న భార్య, ముగ్గురు ఆడబిడ్డలను ఎవరు ఆదుకోవాలని అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో లబ్ధి పొందాలనే యావతో, ఎలాంటి ముందస్తు ప్రణాళిక లేకుండా, లబ్ధిదారుల ఎంపిక సరిగ్గా జరపకుండా, జాబితా విడుదల చేస్తూ ప్రజల్లో గందరగోళం రేపింది కాంగ్రెస్ పార్టీ. దీంతో పాటు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలకే పథకాలు అంటూ బాహాటంగా ప్రకటించడంతో గ్రామ సభల్లో లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పట్ల ప్రజల్లో ఆందోళన మొదలైంది. దరఖాస్తుల పేరిట దగా చేయడం తప్ప, ఏడాది పాలనలో మీరు చేసిందేముంది. గ్రామ సభల సాక్షిగా తిరగబడ్డ జనం, ఎక్కడిక్కడ నిలదీసిన దృశ్యాలు.. మీ 14 నెలల పాలన వైఫల్యాన్ని ఎత్తి చూపాయి.వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి, ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పాలిట అభయహస్తం కాదు, భస్మాసుర హస్తం. రోడ్డున పడ్డ నాగయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని, రూ. 25 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్ర ప్రజలారా.. ఆత్మహత్యలు పరిష్కారం కాదు. నమ్మి ఓటేసినందుకు నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ పార్టీపై కొట్లాడుదాం. హక్కుగా రావాల్సిన పథకాలను సాధించుకుందాం. బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుంది. ధైర్యం కోల్పోవద్దని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని రాష్ట్ర ప్రజలకు పిలుపునిస్తున్నామని అన్నారు.

## రిజిస్ట్రేషన్లపై దృష్టి పెట్టాలీ

సైతం ట్రైనింగ్ అవసరం ఉందన్నారు. ఇక్కడ కూడా మనం ఒక ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం అయితే ఉందని చెప్పారు. అధికారులు సైతం ఎప్పటికప్పుడు అప్డేట్ కావడానికి అవకాశం ఉంటుందన్నారు. సూర్యగర్, కుసుమ పథకాలు తీసుకొచ్చామన్నారు. వాటి ద్వారా మనకు కొంత వరకు విద్యుత్ వస్తుంది... మనం వీటిని బ్యాలెన్స్ చేసుకోవాల్సిన అవసరం అయితే ఉందని తెలిపారు.విద్యుత్ ఛార్జీలు ఒక్క పైసా కూడా పెంచడానికి వీలు లేదని స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా మనం పని చేయాల్సి ఉందన్నారు. డీఆర్‌సీ మీటింగ్‌లు రెగ్యులర్‌గా పెట్టాల్సి ఉందని చెప్పారు. మనకు రావాల్సిన నగదు ఏమిటో ఆ మీటింగుల్లో తెలుసుకోండన్నారు. లిక్కర్‌పై మనం 14 శాతం కమిషన్‌పై చర్చ జరిగిందని.. దీనిపై వ్యాపారులకు కూడా నష్టం కలుగకుండా చూసేందుకు మంత్రి వర్గ ఉప సంఘం మరోసారి సమావేశం కావాలని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ఆదేశించారు.

# మాజీ మంత్రికి ఆహ్వాన పత్రిక అందజేత



**జయభేరి, వర్గల్, ఫిబ్రవరి 06 :**

మల్లికార్జున క్షేత్ర ప్రతిష్ట మహోత్సవాలకు మాజీ మంత్రి కి ఆహ్వాన పత్రిక అందజేసినట్లు వర్గల్ మాజీ జెడ్పిటిసి బాలు యాదవ్ పేర్కొన్నారు.వర్గల్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ మల్లికార్జున క్షేత్ర ప్రతిష్ట మహోత్సవాలను ఈనెల 8వ తేదీ నుండి 11వ తేదీ వరకు జరగనుండగా, గురువారం మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు కు మాజీ జెడ్పిటిసి బాలు యాదవ్ ఆధ్వర్యంలో యాదవ సంఘం నేతలు ఆహ్వాన పత్రికను అందజేశారు. యాదవుల కులదైవమైన శ్రీ మల్లికార్జున స్వామితో పాటు శ్రీ భ్రమరాంబిక, శ్రీ కేతమ్మ విగ్రహాలు ప్రతిష్టించనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు సంపూర్ణ సహకారం ఉంటుందని, ప్రతిష్ట మహోత్సవాలకు తప్పకుండా హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు రమేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి, మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, సిద్దిపేట జిల్లా యూత్ అధ్యక్షులు నాగరాజ్, పద్మా రెడ్డి, పుల్లయ్య, యాదవ సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్చరీ నేషనల్ గేమ్స్ లో కాంశ్య పతక విజేతకు అభినందనల వెల్లువ

**జయభేరి, పరవాడ:**

ఉత్తరాఖండ్‌లో జరిగిన 38వ జాతీయ క్రీడల్లో అద్భుతమైన విజయాలు సాధించిన మన విశాఖపట్నం జిల్లా ప్రాతినిధ్య పు ఆర్చర్ తిరుమూరు గణేష్ మణిరత్నం కాంపౌండ్ పురుషుల వ్యక్తిగత ఆర్చరీ ఈవెంట్‌లో కాంస్య పతకాన్ని కైవసం చేసుకోని కానో స్లాలోమ్ ఉమెన్స్ (కె1) ఈవెంట్‌లో మిక్స్‌డ్ కాంపౌండ్ ఆర్చరీ ఈవెంట్‌లో రజత పతకాన్ని కైవసం చేసుకున్నా సందర్భంగా వారి అత్యుత్తమ ప్రదర్శనకు గాను విశాఖపట్నం ఆటగాడు గణేష్ మణిరత్నం కు జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి. సూర్యనారాయణ రెడ్డి, సెక్రటరీ కె. నిశంత్, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, కోశాధికారి భాస్కర్, సంస్కృతి గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్. సీతాలక్ష్మి, వైజాగ్ ప్రొఫైల్స్ అధినేత వి. కృష్ణరావు, ఆర్. కె హాస్పిటల్ అధినేత వి. కృష్ణమూర్తి, డాక్టర్ యామిని లు సామజిక మద్యమం ద్వారా అభినందనలు తెలిపారు.

## మానవత్వం చాటుకున్న గుండుకాడి వెంకటేష్ గౌడ్



**జయభేరి, వర్గల్, ఫిబ్రవరి 06 :**

నిరుపేద వధువు వివాహానికి మానవతా దృక్పథంతో పుస్తె మట్టెల మరియు పెండ్లి చీరె పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు గౌడ సంఘం రాష్ట్ర ఎక్సక్యూటివ్ మెంబర్ గుండుకాడి వెంకటేష్ గౌడ్ , గురువారం వర్గల్ మండలం వేలూరు గ్రామంలో వధువు రేణుక కు పుస్తె మట్టలు, పెండ్లి చీరె అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేలూరు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం మహంకాళి ఆగమ్మ తన కూతురు వివాహం చేయడానికి ఎంతో ఇబ్బంది పడుతుందని వారి దృష్టికి రాగానే ఆ నిరుపేద కుటుంబానికి మా వంతు సహకారంగా నిలవాలని మహంకాళి ఆగమ్మ కూతురు రేణుక వివాహానికి పుస్తె మట్టెలు పెండ్లి చీరె అందజేయడం జరిగిందన్నారు. ఎన్ని ఆస్తులు డబ్బులు సంపాదించిన కలగని సంతోషం నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడంలో ఎంతో సంతోషం కలుగుతుందన్నారు. కష్టాలలో ఉన్న వారికి మానవత్వంతో మన వంతు సహాయం చేద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ యాదవ్, కనకరాజు, లింగరాజు, దండు భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ చారిత్రాత్మకం

- మాటల్లో కాదు చేతల్లో చూపిన నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి
- ఎస్సీలంతా కాంగ్రెస్ పార్టీకి సీఎం రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటాం



**జయభేరి, వర్గల్, ఫిబ్రవరి 06 :**

30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం ద్వారా దళితుల జీవితాల్లో చీకటి తొలగిన రోజు దళిత జీవితాల వర్గీకరణ ద్వారా వెలుగులు నింపిన సీఎం రేవంత్ రెడ్డి కి వర్గల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పోతగల్ల రవి కృతజ్ఞతలు తెలిపారు. మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం దేశంలో అనేక పోరాటలు మాదిగలు చేసిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంలో కట్టుబడినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలపడం శుభసూచకమన్నారు. దళితుల అభివృద్ధికి గతంలో కూడా కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇచ్చిందని దళితులకు ఉన్నంత పదవులు అవకాశాలు కల్పించేందుకు ఎప్పటికీ ఇప్పటికీ పాటుపడిందని చెప్పారు. ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీ ఆమోదం తెలపడం పట్ల మాదిగలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్ని వర్గల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పోతగాళ్ళ రవి తెలిపారు.

## నూతన ఎంపీడీవోకు సన్మానం



**జయభేరి, కుకునూరుపల్లి, ఫిబ్రవరి 06:**

కుకునూరుపల్లి మండలానికి నూతనంగా వచ్చిన ఎంపీడీవో రాంప్రసాద్ భారతీయ జనతా పార్టీ కుకునూరుపల్లి మండల అధ్యక్షులు అనుమల సంపత్ రెడ్డి చిన్న కిష్టాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో చిరు సన్మానం చేశారు.అనంతరం చిన్న కిష్టాపూర్ గ్రామంలో పలు సమస్యల మీద చర్చించారు.ఇందులో భాగంగా వీధి దీపాలు నిర్వహణ మరియు పారిశుద్ధ నిర్వహణ , మిషన్ భగీరథ వాటర్ సప్లై సమస్యలను తెలిపారు , అనంతరం ఎంపీడీవో రాంప్రసాద్ మాట్లాడుతూ అతి తొందరలో గ్రామ సమస్యలను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సంతోష్ చారి, జైపాల్ రెడ్డి, మరియు భారాసా నాయకులు రాజా గౌడ్,శ్రీకాంత్ రెడ్డి, సంతోచారి , భారతీయ జనతా పార్టీ మండల కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

# పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలి

- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి



**జయభేరి, అనంతపురం :**

మండలం పరిధిలోని నాగులగుడ్డం తాండ గ్రామంలో ఏపీ సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు పేదలకు ఇంటి స్థలాలు పక్కా గృహాలు ప్రభుత్వము ద్వారా మంజూరు చేయించాలని సంకల్పముతో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాళ్యము నారాయణస్వామి, సిపిఐ సింగనమల నియోజకవర్గ కార్యదర్శి టి నారాయణస్వామి, సిపిఐ మండల కార్యదర్శి డి చిన్నప్ప యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాళ్యము నారాయణస్వామి మాట్లాడుతూ..ఇంటి స్థలాలు లేని..పక్కా గృహలు రాని లబ్ధిదారులుతో మాట్లాడి వారి అప్లికేషన్ లు వ్రాయడం జరిగినది గ్రామాలలో చాలామంది పేదలు స్థలాలు లేక ఇంటినిర్మాణినికి ప్రభుత్వము ఇచ్చేనగదు మెత్తము సరిపోక, గత ప్రభుత్వం ఇచ్చిన ఓకసెంటు, ఓకటిన్నర సెంటు స్థలాలు గృహాలు చాలక ఊరికి దూరంగా కాపురాలు ఉండడానికి అనువుగాని చోట స్థలాలు ఇవ్వడం వలన చాలామంది లబ్ధిదారులు ఆ ప్రాంతంలో ఉండడాన్ని ఇష్టపడక ఆ ప్రభుత్వం ఇచ్చిన స్థలాల్లో కంపచెట్లపడి అద్వానంగా తయారైనది అందుకోసం ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి లబ్ధిదారులకు గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాలలో రెండు సెంట్లు ప్రకారం కాపురాలకు అనుగుణంగా ఉండే స్థలాలను ఎంపిక చేసి ప్రభుత్వ స్థలాలు కానీ ప్రైవేటు స్థలాలు కానీ గుర్తించి వారికి స్థలాలు ఇచ్చి ప్రభుత్వమే గృహ నిర్మాణానికి ఐదు లక్షలు, కంకర, సిమెంట్, ఇనుము వస్తువులను ఉచితంగా అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ద్వారా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు నియోజకవర్గ అధ్యక్షులు మధుయాదవ్ నియోజకవర్గ కార్యదర్శి, శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘము మండల కార్యదర్శి మునిస్వామి, రూప్లా నాయక్, జయరాం నాయక్, వేంకటేశ్ నాయక్, కూల్లాయి నాయక్, దేవమ్మ, లక్ష్మమ్మ, దేవి, నారాయణమ్మ, మంగమ్మ,తదితరులు పాల్గొన్నారు.



## కొల్తూర్ లో గ్రంథాలయం ఏర్పాటు చేయాలన్న ప్రముఖ న్యాయవాది కే. నవీన్ చారి

- గ్రంథాలయ నిర్మాణంతో అందరికీ సౌకర్యంగా ఉంటుందని సూచన

**జయభేరి, ఫిబ్రవరి 6:**

మూడుచింతలపల్లి మండలం కొల్తూర్ గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేస్తే అందరికీ సౌకర్యంగా ఉంటుందని ప్రముఖ న్యాయవాది కే.నవీన్ చారి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గ్రంథాలయాల వల్ల మేదోసంపత్తి పెంపొందుతుందని, అదేవిధంగా తెలియని విషయాలు కూడా ఎన్నో తెలుసుకోవచ్చునని ఆయన అన్నారు. ఇక గ్రంథాలయం ఏర్పాటు అయితే నిరుద్యోగులకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ యంత్రాంగం గ్రంథాలయం నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పట్టపగలే మట్టి మాయం

- అసైన్డ్ భూముల్లో అక్రమంగా మట్టి తరలింపు..!
- పట్టించుకోని అధికారులు





**జయభేరి, జగదేవపూర్, ఫిబ్రవరి 06 :**

మట్టి తవ్వకాలకు ఎక్కడ అడ్డు అదుపు లేకుండాపోతుంది. మండలంలోని ఇటిక్యాల గ్రామ చివర్లో ఉన్న శ్రీ వెంకటేశ్వర దేవాలయ భూమి మరియు సీలింగ్, అసైన్ భూములు లక్ష్యంగా మట్టి తవ్వకాలు జోరుగా సాగిస్తున్నారు. ఇప్పటివరకు దాదాపు 1000 మీటర్ల వరకు మట్టిని టిప్పర్ల ద్వారా తరలించారని గ్రామస్తులు తెలిపారు.అక్రమాలకు అడ్డే లేదని అన్నారు. ఈ సీలింగ్,అసైన్డ్ భూములు లక్ష్యంగా మట్టి తవ్వకాలు జరగడం సర్వసాధారణంగా మారింది. అక్రమంగా మట్టిని తవ్వి మరి తరలించడం బహిరంగ రహస్యంగా మారింది.అదే గ్రామానికి చెందిన (జనేయాల కుమార్ జేసిపి ఓనర్) గత నెల రోజులుగా అడ్డు అదుపు లేకుండా మట్టి తవ్వకాలు జరిపిస్తున్నాడు, ప్రతి రోజు, రాత్రి వేళల్లో తరలిస్తున్నారని పదుల సంఖ్యలో లారీ టిప్పర్ల ద్వారా యథేచ్ఛగా మట్టిని తరలిస్తున్నాడు, ప్రభుత్వ భూముల్లో ఎక్స్‌కవేటరర్లతో మట్టిని ఇష్టానుసారంగా తోడేస్తూ మట్టి మాఫియా సొమ్ము చేసుకుంటున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు అని గ్రామస్తులు తెలిపారు.



**మట్టి తరలింపుకు రెవెన్యూ అధికారులే అండగా..!**

మట్టి తరలింపు కోసం రెవెన్యూ అధికారుల అండదండలతోనే ఇష్టానుసారంగా అసైన్డ్ భూముల్లో నుంచి మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## అంతాయిపల్లి సమీపంలో విషాదం


- గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి
- కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు



**జయభేరి, ఫిబ్రవరి 6:**

నడుచుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ఘటనలో ఆ వ్యక్తి మృతి చెందారు. ఈ సంఘటన మేడ్చల్ జిల్లా అంతాయి పల్లి సమీపంలో చోటు చేసుకుంది. అంతాయిపల్లి గ్రామానికి చెందిన బత్తుల పేంటయ్య (69) వ్యవసాయం చేస్తుంటాడు. అయితే గురువారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో నడుచుకుంటూ ఇంటికి వెళుతుండగా బిట్స్ జంక్షన్ నుండి కీసర వైపు వెళుతున్న ఓ గుర్తు తెలియని వాహనం పెంటయ్య ను డీకొంది. ఈ ఘటనలో పెంటయ్య కు తలకు మరియు కుడి కాలుకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వెంటనే అతన్ని అల్వాల్ లోని ఓ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పోలీసులు ప్రమాదానికి కారణం అయిన వ్యక్తిని గాలించే పనిలో నిమగ్నమయ్యారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## తండేల్ పై వివాదం




**జయభేరి, విశాఖపట్నం:**

ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్దంగా ఉన్న తండేల్ మూవీ మరో వివాదం చుట్టుకుంది.మత్స్యకారుల జీవితం ఆధారంగా మూవీ తెరకెక్కబోతున్న సమయంలో కల్పితాలను చిత్రీకరించి మత్స్యకారుల మనోబావాలను దెబ్బతీశారంటూ విశాఖలో మత్స్యకారులు నిరసనకు దిగారు.యూత్ ఫుల్ లవ్ స్టోరీగా చిత్ర నిర్మాణం పూర్తి చేసుకున్న మూవీలో వాస్తవాలను కాకుండా కల్పితాలను చూపించేలా మూవీ యూనిట్ ప్రయత్నించిందని,దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు మత్స్యకార నాయుడు జానకిరాం మండిపడ్డారు.మూవీని తిలకించిన అనంతరం దీనిపై మరోసారి స్పందిస్తామని,చిత్ర నిర్మాణ సంస్థలు వాస్తవాలను చూపించాలని,కానీ కమర్షియల్ హిట్ కోసం మనోబావాలను దెబ్బతీసేలా వ్యవహరించకూడదని అన్నారు.

# టికెట్ పై వచ్చే ప్రతి రూపాయి సమాజ సేవకే

- తలసేమియా భాదితుల కోసం ఫిబ్రవరి 15న జరిగే మ్యూజికల్ నైట్ కి ప్రతి ఒక్కరూ రావాలని కోరుకుంటున్నాను. టికెట్ పై వచ్చే ప్రతి రూపాయి సమాజ సేవకే అందిస్తాం: ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీమతి నారా భువనేశ్వరి
- ఈ నెల 15 న తలసేమియా భాదితులకు సహాయార్థం ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మ్యూజికల్ నైట్
- ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ ఆధ్వర్యంలో జరగనున్న మ్యూజికల్ నైట్
- ఈ కార్యక్రమ వివరాలు మీడియా కి వివరించిన నారా భువనేశ్వరి, తమన్
- ఈ నెల 15 న విజయవాడలో జరగనున్న మ్యూజికల్ నైట్ కార్యక్రమానికి అతిథులుగా హాజరుకానున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.



**జయభేరి, విజయవాడ :**

'తలసేమియా భాదితుల కోసం ఈ నెల 15 న మ్యూజికల్ నైట్ ఏర్పాటు చేసాము. ప్రతి టికెట్ పై వచ్చే రూపాయి తలసేమియా భాదితులకు అందిస్తాం. ఆడియన్స్ ఖర్చు చేసిన ప్రతి ఒక్క రూపాయి తిరిగి సమాజ సేవకే ఉపయోగపడుతుంది' అన్నారు ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి గారు. ఎన్టీఆర్ ట్రస్ట్ అద్వర్యంలో ఫిబ్రవరి 15న విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఎన్టీఆర్ ట్రస్ట్ యూఫోరియా మ్యూజికల్ నైట్ షో జరగనుంది. ఈ సందర్భంగా జరిగిన ప్రెస్ మీట్ లో ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీమతి నారా భువనేశ్వరి గారు మాట్లాడుతూ.. మా ఆహ్వానం అంగీకరించి ఇక్కడికి విచ్చేసిన అందరికీ ధన్యవాదాలు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే స్ఫూర్తితో ఎన్టీఆర్ ట్రస్ట్ నడుస్తుంది. జెనిటిక్ డిసార్డర్ తలసేమియా తో చాలా మంది పిల్లలు, పెద్దలు బాధపడుతున్నారు. ఈ వ్యాధి వున్న వారు ఊపిరి పీల్చుకోవడానికి కూడా ఇబ్బంది పడుతుంటారు. ఇది తీవ్రంగా వచ్చినప్పుడు రక్త మార్పిడి వెంటనే జరగాలి. దీనికి చాలా రక్తం అవసరం. బ్లడ్ డొనేట్ చేస్తే చాలా మంది జీవితాలు నిలబడతాయి. తలసేమియా భాదితుల కోసం ఈ నెల 15 న మ్యూజికల్ నైట్ ఏర్పాటు చేసాము. ప్రతి టికెట్ పై వచ్చే రూపాయి తలసేమియా భాదితులకు అందిస్తాం. తమన్ కూడా ఒక్క నిమిషం ఆలోచించకుండా వెంటనే మ్యూజికల్ నైట్ కి వస్తా అన్నారు. తమన్ ఈ షో ఫ్రీ గా చేస్తా అని గొప్ప హృదయంతో చెప్పారు. ఆయనకి ఎప్పుడు దేవుని ఆశీస్సులు వుంటాయి. ప్రతి ఒక్కరు తెలుగు తల్లికి రుణం తీర్చుకోవాలి. సమాజ సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరు చేయాలి. మనం వెళ్ళేటప్పుడు మన వెంట డబ్బు రాదు...ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తే అందరికి గుర్తు ఉంటుంది. ప్రతి ఒక్కరు కొనే టికెట్ సమాజ సేవ కె ఉపయోగపడుతుంది, బుక్ మై షో లో టికెట్స్ అవైల్ బుల్ గా వుంటాయి. ప్రతి ఒక్కరూ టికెట్ కొనుక్కొని కుటుంబ సమేతంగా వచ్చి ఈ కారర్యమం విజయవంతం చేయాలని కోరుకుంటున్నాను. ఆడియన్స్ ఖర్చు చేసిన ప్రతి ఒక్క రూపాయి తిరిగి సమాజ సేవకే ఉపయోగపడుతుంది' అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ తమన్ మాట్లాడుతూ.. చాలా మంచి ఆలోచనతో మొదలైన కార్యక్రమం ఇది. ఈ షో నేను చేయడం చాలా సంతోషంగా ఉంది. నారా భువనేశ్వరి గారి ఆలోచన చాలా గొప్పది. తలసేమియా భాదితుల కు సహాయం కోసం అని చెప్పగానే నేను వెంటనే ఈ కార్యక్రమంకి వస్తా అని చెప్పాను. భువనేశ్వరి గారు నాపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద కార్యక్రమం నా చేతిలో పెట్టారు. ఏపీ సీఎం చంద్రబాబు గారు రాష్ట్రం కోసం పగలు రాత్రి పని చేస్తున్నారు. టికెట్ పై పెట్టె ప్రతి రూపాయి తలసేమియా భాదితులకు వెళ్తుంది. ఈ షో చేయడం ఒక గౌరవంగా భావిస్తున్నాను. ఈ షోని సూపర్ సక్సెస్ చేసే బాధ్యత మన అందరిపై వుంది. ఇది బిగ్గెస్ట్ షో కాబోతోంది' అన్నారు.



## కేజీవీబీ ఉపాధ్యాయులను, సమగ్ర శిక్షణ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 06 :**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం లోని వివిధ పాఠశాలలో సమస్య సేకరణ నిమిత్తం కేజీవీబీ, సింగాటం, అహ్మదిపూర్, శేరిపల్లి, కొల్గురు, పిడిచేడు, బెజుగామ పాఠశాలలను టీపీటీఫ్ గజ్వేల్ శాఖ సందర్శించడం జరిగింది. ఈ సందర్బంగా ఈ జిల్లా ఉపాధ్యక్షులు పాప గారి పాపిరెడ్డి, జిల్లా కార్యదర్శి జల్లెల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతు ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా సమగ్ర శిక్షణ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు. అదేవిధంగా మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాళ్ల నాగరాజు, గోక విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని అందరికీ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా కౌన్సిలర్లు పంబాల ఎల్లయ్య, ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అన్యమత ఉద్యోగస్తులకు బై బై..



**జయభేరి, తిరుమల, ఫిబ్రవరి6:**

అన్యమత ఉద్యోగులపై టీటీడీ చర్యలు ప్రారంభించింది. పద్దెనిమిది మందిని బదిలీ చేస్తూ నిర్ణయంతీసుకున్నారు. టీటీడీ మహిళ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ అయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్, టీటీడీ అనుబంధ విద్యాసంస్థల్లోని లెక్చరర్లు, వసతి గృహ వార్డెన్లు, తదితరులు మొత్తం 18 మందిని బదిలీ చేశారు.టీటీడీలో ఉన్నత స్థాయిలో అన్యమతాలకు చెందిన వారు ఉన్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. కొండపై మాంసాహారం, గంజాయి, మద్యం దొరుకుతున్నాయని, దీనివల్ల తిరుమల క్షేత్రం పవిత్రత దెబ్బతింటోందని, అన్యమత ప్రచారం చాపకింద నీరులా విస్తరిస్తోందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టీటీడీ చైర్మన్ బాధ్యతలు చేపట్టిన వెంటనే అన్య మత ఉద్యోగుల్ని బదిలీ చేస్తామని ప్రకటించారు. వెంటనే ఇతర మతాలకు చెందిన వారి వివరాల్ని సేకరించారు.ఇప్పుడు టీటీడీలో పని చేస్తూ అన్యమత ప్రచారం చేస్తూ తిరుమల పవిత్రతకు భంగం కలిగిస్తున్న వారిని గుర్తించి 69 మందితో కూడిన ఓ జాబితాను టీటీడీ రూపొందించింది. వీరిలో టీటీడీ ఉద్యోగులతో పాటు రిటైర్ అయిన ఉద్యోగులు కూడా వున్నట్టు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు గుర్తించారు. దీంతో ఉద్యోగులను బదిలీ చేయాలని నిర్ణయించారు. టీటీడీలో ప్రస్తుతం మరో 300 మంది అన్యమతస్తులు వివిధ విభాగాల్లో పని చేస్తున్నట్లుగా భావిస్తున్నారు. నేరుగా క్రైస్తవులు గా ఉన్న వారిని గుర్తించడం సులువే కానీ మతం మారిన వారిని గుర్తించడం టీటీడీ వర్గాలకు సవాల్ గా మారింది. మతం మారిన వారు గుట్టుగా అన్యమత ప్రచారం చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. శ్రీవారి ఆదాయాన్ని జీతంగా తీసుకుంటూ శ్రీవారిపై నమ్మకం లేకుండా వ్యవహరించే వారిని పట్టుకోవడం పెద్ద టాస్క్ గా మారింది. గతంలో చీఫ్ సెక్రటరిగా ఎల్వీ సుబ్రహ్మణ్యం ఉన్నప్పుడు ఆయన అనుమానం ఉన్న ఉద్యోగుల ఇంటికి నేరుగా వెళ్లి పరిశీలన చేసేవారు. అప్పట్లో పలువురు ఇలా మతం మారిన ఉద్యోగుల్ని పట్టుకున్నవారు. తర్వాత ఆయన హఠాత్తుగా బదిలీ అయ్యారు. నవంబర్ 18, 2024 టీటీడీ బోర్డు తీర్మానం, ఎండోమెంట్ యాక్ట్ 1060, 1989 ప్రకారం హిందూమత సంప్రదాయాన్ని అనుసరిస్తామని ప్రమాణం చేసి టీటీడీలో ఉద్యోగం పొందిన కొందరు ఉద్యోగులు నేడు అన్యమతాన్ని అభ్యసిస్తూ... భక్తుల మనోభావాలను, టీటీడీ పవిత్రతను దెబ్బతీస్తున్నారని టీటీడీ బోర్డు ఆగ్రహం వ్యక్తంచేస్తోంది. హిందూ మతేతర కార్యక్రమాల్లో పాల్గొంటూనే, టీటీడీ ఉత్సవాల్లోనూ పాల్గొంటే ఇక కఠిన చర్యలు తీసుకుంటారు. అన్యమత ఉద్యోగుల్లో ఎవరైనా తిరుమల, టీటీడీ అనుబంధ ఆలయాల్లో, ఆలయ అనుబంధ విభాగాల్లో పనిచేస్తున్నట్లయితే వెంటనే బదిలిలో చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఇకపై సదరు ఉద్యోగులను టీటీడీ ఆలయాల్లో ఉత్సవాలు, ఊరేగింపులు ఇతర హిందూ కార్యక్రమాల విధులకు నియమించకూడదని ఆదేశించారు. అన్యమత ఉద్యోగులను ప్రభుత్వ శాఖలకు బదిలీ లేదా విఆర్ఎస్ ఇచ్చి బయటకు పంపాలని ఇటీవల టీటీడీ బోర్డు తీర్మానం చేసింది.



## జవహర్ నవోదయ విద్యాలయ ఎంట్రెన్స్ ఎగ్జామ్

- సిద్ధిపేట జిల్లాలో ఉన్న (10) కేంద్రాల వద్ద 163 బి న్ స్ స్ సెక్షన్ అమలు
- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 06 :**

జవహర్ నవోదయ విద్యాలయ IX అండ్ XI ప్రవేశ పరీక్ష, (ఎంట్రన్స్ టెస్ట్) ఈనెల 08022025 నాడు సిద్దిపేట జిల్లాలో ఉన్న (10) కేంద్రాల వద్ద సి.ఆర్.పి.సి 163 బి న్ స్ స్ సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నెల 08022024 నాడు ఉదయం 08:00 నుండి సాయంత్రం 4:00 గం: వరకు అమల్లో ఉంటుంది. పరీక్ష జరుగు సమయములో పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని, పరీక్షా కేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని సూచించారు. పోలీస్ అధికారులు ఇబ్బంది పరీక్ష సమయంలో పెట్రోలింగ్ చేయడం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ పరీక్ష సమయానికి గంట ముందు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, ఎటువంటి మానసిక ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.

**పరీక్షా కేంద్రాలు :** 1 గవర్నమెంట్ హై స్కూల్ బాయ్స్ ఎడ్యుకేషన్ హబ్ గజ్వేల్. 2 జిల్లా పరిషత్ హై స్కూల్ బాయ్స్ ప్రజ్ఞాపూర్. 3 సాయి జిడిఆర్ హైస్కూల్ గజ్వేల్. 4 సెంట్ జోసెఫ్ గర్ల్స్ హై స్కూల్ గజ్వేల్. 5 సెంట్ పీటర్స్ హై స్కూల్ తూప్రాన్ రోడ్ గజ్వేల్. 6 జవహర్ నవోదయ విద్యాలయం వర్గల్. 7 జడ్పీ హెచ్ఎస్ గర్ల్స్ ఎడ్యుకేషన్ హబ్ గజ్వేల్. 8 జడ్పీ హెచ్ఎస్ ఆర్ అండ్ ఆర్ కాలనీ గజ్వేల్. 9 తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ గర్ల్స్ ముట్రాజ్ పల్లి కేజీ & పీజీ గర్ల్స్ ఎడ్యుకేషన్ హబ్ గజ్వేల్. 10 సెంట్ మేరీస్ విద్యానికేతన్ ప్రజ్ఞాపూర్.

## నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి

- సిపిఐ ఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 06 :**




గజ్వేల్ నియోజకవర్గం లోని జగదేవ్పూర్, మర్కుకు మండలాల్లో రావడానికి మరియు గృహ అవసరాలకు నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత రెండు నెలలుగా మిషన్ భగీరథ నీటిని గ్రామంలో ప్రజలందరికీ అవసరానికి సరిపడా సరఫరా చేయడం లేదని అన్నారు. మర్కుకు మండలం దామరకుంట కాశిరెడ్డిపల్లి వరదరాజపురం కర్కపట్ల, జగదేవ్పూర్ మండలం ఇటిక్యాల కొత్తపల్లి చాట్లపల్లి వట్టిపల్లి పలుగడ్డ మాందాపూర్ కొండాపూర్ తదితర గ్రామాలకు నీటిని సరఫరా చేయడం లేదని వేసవి ప్రారంభం కాకముందే గ్రామ ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గంలోని కొండపోచమ్మ, మల్లన్న సాగర్ ప్రాజెక్టులో పుష్కలంగా మీరు ఉండగా గ్రామాలకు నీటి సరఫరా లో ఇబ్బందులు ఏమిటని ప్రశ్నించారు గజ్వేల్ నియోజకవర్గం లోని అనేక గ్రామాలు పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి న జరిగిన కొద్దీ గ్రామాల్లో పట్టణ వాతావరణం పెరిగిందని ప్రజలు రోజువారి తాగడానికి మరియు గృహ అవసరాలకు అవసరపడే విధంగా నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో ప్రజలను సమీకరించి ఖాళీ బిందెలతో ఆర్డీవో కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.

# ఇంటి నెంబర్, ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారాల..?

- పది రోజుల్లో ఇంటి నెంబర్ తో పాటు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 06 :**







పట్టణంలోని కమర్షియల్ షేడ్స్, పెట్రోల్ బంక్ ఇంకా ఇతర గోదాములు ఇంటి నెంబర్ లేకుండా వున్న వాటిని కమీషనర్ గోల్కొండ నర్సయ్య గుర్తించడం పాటు వారు 10 రోజుల లోపు ఇంటి నెంబర్ తీసుకోవాలని లేనియెడల మున్సిపల్ చట్టం 2019 ప్రకారం వారిపై చర్యలు తీసుకోబడును అని కమీషనర్ తెలియజేసారు. అదేవిధముగా ఇంటి పన్ను కలెక్షన్ తో పాటు కొన్ని కమర్షియల్ వ్యాపార సముదాయాలను పరిశీలించడం జరిగినది. చాలా దుకాణాలు ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపార చేయుచున్నారని అట్టి షాపు యజమానులు లైసెన్స్ తీసుకోవాలని, లేనియెడల వారి పై మున్సిపల్ 2019 చట్ట ప్రకారం చర్యలు తీస్కొబడునని తెలియజేసారు. మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ ఇంటి పన్నులు, నల్లా బిల్లులు మరియు ట్రేడ్ లైసెన్స్ పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని తెలియజేశారు.

# విద్యార్థిని చిదిమేసిన టీచర్లు

**జయభేరి, చెన్నై, ఫిబ్రవరి [illegible] :**



నిర్భయ.. ఓ అభయ, ఓ దిశ.. ఇలా చెప్పుకుంటూ పోతే కామంతో కళ్ళు మూసుకుపోయిన కొందరు చేసిన అరాచకాలెన్నో. శిక్షలు సంగతి దేవుడెరుగు.. బాధితులు జీవితాంతం బాధితుల పడే ఆవేదన.. ఆక్రందన ఈకొడుకులకు తెలుసునా...సమాజం ఓదార్చునా.. ఇప్పుడు కూడా.. విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులే కామపిశాచుల్లా రెచ్చిపోయారు. విద్యా వనంలో ఓ విద్యార్థిని దారుణంగా చిదిమేసిందో తోడేళ్ల మంద. మదమెక్కి ఆదమరిచి చిన్నారిపై తమ రాక్షసవాంఛను తీర్చుకుంది. తమిళనాట వెలుగు చూసిన ఈ ఘటన సభ్య సమాజం తలదించుకునేలా చేసిందికృష్ణగిరి జిల్లాలో 13 ఏళ్ల బాలికను లైంగికంగా వేధించినందుకు ముగ్గురు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను అరెస్టు చేశారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు అరుముగం, చిన్నస్వామి, ప్రకాష్‌లను పోక్సో చట్టం కింద అరెస్టు చేసి, సస్పెండ్ చేశారు. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. కృష్ణగిరి జిల్లాలోని పోచంపల్లి సమీపంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దిగ్భ్రాంతికరమైన సంఘటన జరిగింది. ఆ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న ఒక విద్యార్థి గత నెల రోజులుగా పాఠశాలకు వెళ్లడం లేదు. ఆమె పాఠశాలకు ఎందుకు హాజరు కావడం లేదో తెలుసుకోవడానికి ప్రధానోపాధ్యాయుడు విద్యార్థిని ఇంటికి వెళ్లాడు. దీంతో అసలు విషయం తెలిసిన ప్రిన్సిపల్ షాక్ అయ్యారు.ఆ విద్యార్థిని గర్భవతి అయి గర్భస్రావం చేయించుకున్న షాకింగ్ సంఘటనను వెల్లడించింది. విద్యార్థి ప్రకటనతో షాక్ అయిన పాఠశాల ప్రిన్సిపాల్ పోలీసులకు సమాచారం అందించారు. ప్రిన్సిపల్ ఫిర్యాదు ఆధారంగా మరుకూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. విద్యార్థి చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న చిన్నస్వామి, ఆరుముగం, ప్రకాష్‌లపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి, అదుపులోకి తీసుకున్నారు. విషయం ఉన్నతాధికారులకు చేరడంతో ముగ్గురిపై వేటు వేశారు.అనంతరం బాలికను కృష్ణగిరిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించిన పోలీసులు చికిత్స అందిస్తున్నారు. విద్యార్థినిపై లైంగిక వేధింపుల అంశం తీవ్ర ఉద్రిక్తంగా మారింది. విద్యార్థి తల్లిదండ్రులు, బంధువులు, స్థానికులు సహా పెద్ద సంఖ్యలో ప్రజలు పాఠశాలను చుట్టుముట్టి నిరసన తెలిపారు. దీంతో ఆ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇదిలా ఉండగా, విద్యార్థినిపై లైంగిక వేధింపుల కేసులో అరెస్టయిన ఉపాధ్యాయులు అరుముగం, చిన్నస్వామి, ప్రకాష్‌లను సస్పెండ్ చేయాలని కృష్ణగిరి జిల్లా ముఖ్య విద్యాశాఖాధికారి ఆదేశించారు

## అనుమానాస్పద స్థితిలో మరో విద్యార్థిని ఆత్మహత్య



**జయభేరి, శంషాబాద్:**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని శాస్త్ర ది గ్లోబల్ స్కూల్ అనే ప్రైవేట్ పాఠశాల పై నుండి దూకి నీరజ్ అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన మరువక ముందే మరో విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో ఆత్మహత్యా కు పాల్పడి మరణించింది.. మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ మండల కేంద్రం లోని బాలికల రెసిడెన్షియల్ వసతి గృహంలో పదవ తరగతి చదువుతున్న ఆరాధ్య అనే విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో ఉరి వేసుకుని ఆత్మహత్య కి పాల్పడింది.. ప్రస్తుతం పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నా తరుణం లో తాను పరీక్షల్లో ఫెయిల్ అవుతాను అనే భయం తో ఆత్మహత్యా కి పాల్పడి ఉండవచ్చని అక్కడి వారు భావిస్తున్నారు. ఆత్మహత్యా కి గల కారణాలు తెలిసేది ఉందని పోలీసులు తెలిపారు..ఈ ఘటన పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు బాలానగర్ పోలీసులు తెలిపారు.బాలిక మృతదేహం షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ లో ఉన్నట్లు తెలిపారు..

# తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీస్

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 6:**



కాంగ్రెస్ పార్టీపై ఎమ్మెల్సీ మల్లన్న తిరుగుబాటు చేస్తున్నారు. ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా ఆయన ఘాటు వ్యాఖ్యలు చేస్తున్నారు. కొన్ని సామాజిక వర్గాలపై ఆయన చేస్తున్న వ్యాఖ్యలతో కాంగ్రెస్ పార్టీ ఇబ్బంది పడుతోంది. కులగణన నివేదికకు ఆయన నిప్పు పెట్టడంతో దుమారం రేగింది. దీంతో ఆయనపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ ప్రారంభమయింది. కాంగ్రెస్ క్రమశిక్షణా కమిటీ ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకుంది. ఆయనకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. వివరణ ఇచ్చిన వెంటనే ఆయనపై సస్పెన్షన్ వేటు వేసేందుకు సిద్ధమని కాంగ్రెస్ రాష్ట్రనాయకత్వం సంకేతాలు పంపుతోంది. తనకు నోటీసులు జారీ చేయడంపై తీన్మార్ మల్లన్న మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ బీసీలదని.. బీసీలను బయటకు పంపుతారా అని ఆయన ప్రశ్నించారు. తనను సస్పెండ్ చేస్తే కాంగ్రెస్ పార్టీని బీసీలు పండబెట్టి తొక్కుతారని హెచ్చరించారు.షోకాజ్ నోటీసులు జారీ చేసినా ఆయన ఇలా మాట్లాడుతూండటంతో కాంగ్రెస్ హైకమాండ్ ఇక చర్యలు తీసుకోక తప్పని పరిస్థితుల్లో పడింది. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీగా ఉండి ఇష్టం వచ్చినట్లుగా ముఖ్యమంత్రిని, సొంత ప్రభుత్వాన్ని, సొంత పార్టీని విమర్శిస్తున్నారు తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్. మిర్యాలగూడలో నిర్వహించిన బీసీ గర్జన సభలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్ లోని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని టార్గెట్ చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఆఖరి ఓసీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డని మల్లన్న జోస్యం చెప్పారు. వరంగల్ బీసీ సభకు ఆయన హెలికాప్టర్ లో హాజరయ్యారు. అక్కడ ఘోరమైన బాషతో విరుచుకుపడ్డారు. రెడ్లు, వెలమలు అసలు తెలంగాణ వారే కాదన్నారు. ఇతర కులాల్ని టార్గెట్ చేసి ఆయన ఘాటు భాషను వాడారు. ఈ ఒక్క విషయంలోనే కాదు.. కరీంనగర్‌నిజామాబాద్ఆదిలాబాద్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నరేందర్ రెడ్డిని కాంగ్రెస్ ప్రకటించింది. అయితే తీన్మార్ మల్లన్న వ్యతిరేకించారు. బీసీ సంఘాల ఓట్లు అడగకుండా నరేందర్ రెడ్డిని గెలిపించుకోవాలని కాంగ్రెస్ కు సవాల్ విసిరారు. బీసీల ఓట్లు మాకు వద్దని చెప్పే దమ్ము రెడ్లకు ఉందా అని ప్రశ్నించారు. అంతకు ముందు గ్రూప్ వన్ విషయంలోనూ ప్రభుత్వాన్ని విమర్శించారు. కులగణన రిపోర్టుపై ఘోరమైన వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ శ్రేణుల్ని కూడా అసంతృప్తికి గురి చేస్తోంది. తీన్మార్ మల్లన్నకు సీఎం కావాలన్న లక్ష్యం ఉంది. అందుకే తాను బీసీ కావడమే ప్లస్ పాయింట్ గా పెట్టుకున్నారని చెబుతున్నారు.ఈ క్రమంలో ఆయనను భరిస్తే కాంగ్రెస్ పార్టీకే నష్టమని అగ్రనేతలు భావిస్తున్నారు.

## కుళ్లిపోయిన యువకుడి మృతదేహం లభ్యం

**జయభేరి, మేడ్చల్:**


కుళ్లిపోయిన యువకుడి మృత దేహం లభించిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. .మేడ్చల్ మున్సిపల్ పరిధిలో అత్వెల్లిలో నిర్మాణం లో ఉన్న నూతన భవనంలో కుళ్లిపోయిన యువకుడి మృత దేహం గుర్తించిన స్థానికులు మేడ్చల్ పోలీసులకు సమాచారం అందించారు.సంఘటన స్థలానికి చేరుకొని మేడ్చల్ పోలీసులు చేరుకొని మృతుడు అత్వెల్లి గ్రామానికి చెందిన షేక్ దావత్ (22) గా గుర్తించారు. హత్య నా లేక ఆత్మహత్య అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు.



## వాయిస్ ఇచ్చిన స్టార్ సింగర్ ఎవరో..?

గతేడాది ఏకంగా మూడు సినిమాలతో అభిమానులను పలకరించాడు విశ్వక్ సేన్. గామి, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి, మెకానిక్ రాకీ సినిమాలతో ఆడియెన్స్ ను అలరించాడు. ఇప్పుడు లైలాగా మరోసారి మనల్ని ఎంటర్ టైన్ చేసేందుకు వస్తున్నాడీ యంగ్ హీరో. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ చాలా భాగం పూర్తయ్యింది. ప్రమోషన్లలో భాగంగా ఈనెల 17న సినిమా టీజర్‌ను రిలీజ్ చేయనున్నారు. అలాగే ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 14న లైలా సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారని తెలుస్తోంది. ఈ సినిమాకు లియోన్ జేమ్స్ స్వరాలు సమకూర్చారు. తాజాగా లైలా మూవీ ట్రైలర్ ను విడుదల చేశారు. ఈ ట్రైలర్ సినిమా పై అంచనాలు పెంచేసింది. ఈ ట్రైలర్ లో విశ్వక్ సేన్ లేడీ గెటప్ లో అదరగొట్టాడు. కామెడీ సీన్స్ లో విశ్వక్ ఆకట్టుకున్నాడు. అలాగే విశ్వక్ సేన్ యాక్షన్ సీన్స్ తోపాటు రొమాంటిక్ సీన్స్ లోనూ రెచ్చిపోయాడు. ఈ సినిమా ట్రైలర్ తో ప్రేక్షకుల్లో సినిమా పై అంచనాలు పెరిగిపోయాయి. ఈ సినిమాతో విశ్వక్ మరో హిట్ కొట్టడం ఖాయం అంటున్నారు అభిమానులు. కాగా ఈ సినిమాలో విశ్వక్ సేన్ లేడీ గెటప్ కు వాయిస్ ఇచ్చింది ఓ స్టార్ సింగర్. అవును లైలా సినిమాలో విశ్వక్ సేన్ లేడీ గెటప్ కు ఓ సింగర్ వాయిస్ ఇచ్చింది. విశ్వక్ అమ్మాయి వాయిస్ తో డబ్బింగ్ చెప్తే సెట్ అవ్వదని ఓ సింగర్ తో డబ్బింగ్ చెప్పించారట. ఆ సింగర్ ఎవరంటే.. తెలుగులో ఎన్నో సాంగ్స్ పాడి అలరించిన శ్రావణ భార్గవి. లైలా సినిమాలో విశ్వక్ లేడీ గెటప్ కు శ్రావణభార్గవి డబ్బింగ్ చెప్పిందట. ఇక ఈ సినిమా ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## రియల్ హీరోకు షాక్..



ప్రముఖ నటుడు సోనుసూద్ కు అరెస్ట్ వారెంట్ జారీ చేసింది పంజాబ్ లోని లూథియానా కోర్టు. మోసం కేసులో వాంగ్మూలం ఇవ్వడానికి రాకపోవడంతో ఆయనను అరెస్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ముంబయిలోని అందేరి వెస్ట్ లో ఉన్న ఒషివారా పోలీస్ స్టేషన్ కు లూథియానా జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ రమన్ ప్రీత్ కౌర్ వారెంట్ జారీ చేశారు. సోనూ సూద్ ను అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. లూథియానాకు చెందిన న్యాయవాది రాజేష్ ఖన్నా రూ. 10 లక్షలు మోసం చేశాడని కోర్టులో కేసు వేశారు. రిజికా కాయిన్ పేరుతో తనతో పెట్టుబడి పెట్టించినట్లు పేర్కొన్నారు. ఈ కేసులో సదరు న్యాయవాది సోనూ సూద్ కు సాక్షిగా పేర్కొన్నారు. కానీ అతడు సమాధానం చెప్పడానికి రాలేదు. దీంతో అతడికి లూథియానా జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ రమణ్‌ప్రీత్ కౌర్ వారెంట్ జారీ చేశారు. లూథియానా కోర్టు తన ఉత్తర్వులో, ముంబైలోని అంధేరి వెస్ట్‌లోని ఓషివారా పోలీస్ స్టేషన్ అధికారిని సోను సూద్‌ను అరెస్టు చేయాలని ఆదేశించింది. ఈ కేసు తదుపరి విచారణ ఫిబ్రవరి 10న జరగనుంది. "సోనూసూద్ కు పలుమార్లు సమన్లు పంపించినప్పటికీ అతడు హాజరుకాలేదు. దీంతో అతడిని వెంటనే అరెస్టు చేసి కోర్టు ముందు హాజరుపరచాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది" అంటూ ఉత్తర్వ్యాలో పేర్కొంది కోర్టు. సోనూ సూద్..తెలుగుతోపాటు హిందీలోనూ అనేక చిత్రాల్లో నటించాడు. ఎక్కువగా విలన్ పాత్రలతో పాపులర్ అయిన సోనూసూద్.. లాక్ డౌన్ సమయంలో తన దాతృత్వంతో చాలా మందిని ఆదుకుని రియల్ హీరోగా మారాడు. ఇన్నాళ్లు నటుడిగా అలరించిన సోనూసూద్.. ఇప్పుడు దర్శకుడిగా మారి ఫతేహ్ అనే సినిమాకు తెరెకెక్కించారు.



## అందాలతో గత్తరలేపిందిగా..

కోలీవుడ్ స్టార్ విజయ్ దళపతి నటించిన చివరి మూవీ ది గోట్. భారీ అంచనాల మధ్య అడియన్స్ ముందుకు వచ్చిన ఈ చిత్రం మిశ్రమ స్పందన అందుకుంది. డైరెక్టర్ వెంకట్ ప్రభు తెరకెక్కించిన ఈ యాక్షన్ ఎంటర్టైనర్ లో విజయ్ డ్యూయల్ రోల్ చేశాడు. అలాగే హీరోయిన్ మీనాక్షి చౌదరీ, స్నేహ కీలకపాత్రలు పోషించారు. ఈ సినిమాలో మరోసారి విజయ్ యాక్టింగ్ తో అదరగొట్టినప్పటికీ, కమర్షియల్ సక్సెస్ కాలేకపోయింది. తండ్రి కొడుకులుగా విజయ్ ఆకట్టుకున్నాడు. సినిమా రిజల్ట్ ఎలా ఉన్నప్పటికీ సినిమా కలెక్షన్స్ మాత్రం బాగానే రాబట్టింది. ఇందులో విజయ్ కూతురిగా నటించిన అమ్మాయి ఇప్పుడు నెట్టింట తెగ ట్రెండ్ అవుతుంది. ప్రస్తుతం ఆ అమ్మాయి ఫోటోస్ సెర్చ్ చేస్తూ తన బ్యాగ్రౌండ్ గురించి ఆరా తీస్తున్నారు నెటిజన్స్. ఈ మూవీలో విజయ్ కూతురిగా కనిపించిన అమ్మాయి పేరు అభ్యుక్త మణికందన్. ఈ చిన్నది తన నటనతో ఆకట్టుకుంది. ఈ చిన్నదాని గురించి తెలుగు ప్రేక్షకులకు పెద్దగా తెలియకపోవచ్చు కానీ కోలీవుడ్ లో అంతో ఇంతో ఫేమస్. సినీ బ్యాగ్రౌండ్ ఫ్యామిలీ నుంచి ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది అభ్యుక్త. ఆమె తండ్రి సినీరంగంలో చాలా ఫేమస్ సినిమాటోగ్రాఫర్. సౌత్ ఇండస్ట్రీలో సినిమాటోగ్రాఫర్ మణికందన్ కూతురు. అపరిచితుడు, రావన్, ఏ జవానీ హై దీవాని, ఓం శాంతి ఓం, ప్రేమ్ రతన్ ధన్ పాయో.. ఇలాంటి ఎన్నో హిట్ సినిమాలకు సినిమాటోగ్రాఫర్ గా పని చేశారు మణికందన్. అలాగే తెలుగులో పవన్ కళ్యాణ్ నటించిన అజ్ఞాతవాసి సినిమాకు కూడా ఆయన కెమెరామెన్ గా పనిచేశారు. ఇక తండ్రి బాటలోనే కూతురు అభ్యుక్త కూడా సినీరంగంలోకి అడుగు పెడుతుంది. ది గోట్ చిత్రంలో విజయ్ కూతురిగా అందరి దృష్టిని ఆకర్షించింది ఈ చిన్నది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ భామ రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. తన గ్లామరస్ ఫోటోలతో ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు.

## కుర్రాళ్లకు కిర్రెక్కిస్తున్న తెలుగమ్మాయి..

తెలుగులో వరుస సినిమాల్లో నటించి మెప్పించింది. చిన్న చిన్న సినిమాల్లో నటిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ వయ్యారికి ఇప్పటివరకు సరైన బ్రేక్ మాత్రం రాలేదు. అలాగే పెద్ద స్టార్ హీరోల సినిమాల్లో సెకండ్ హీరోయిన్ గా కనిపించింది. అంతకు ముందు ఆ తర్వాత సినిమాతో హీరోయిన్ గా తెలుగు తెరకు పరిచయమైన ఈ అమ్మడు.. అమీ తుమీ, విస్మయం, బ్రాండ్ బాబు వంటి చిత్రాల్లో హీరోయిన్ గా నటించింది. టాలీవుడ్ ఇండస్ట్రీలో గుర్తింపు తెచ్చుకున్న అతి తక్కువ మంది తెలుగమ్మాయిలలో ఈషా రెబ్బ ఒకరు. తెలుగమ్మాయిలకు అంతగా ఆఫర్స్ రావు అని ఇండస్ట్రీ లో టాక్ ఉంది. కానీ ఈ చిన్నదానికి మాత్రం మంచి ఆఫర్స్ వచ్చాయి. తెలుగు ప్రేక్షకులకు ఈషా గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అద్భుతమైన నటనతో సినీ ప్రియులను మెప్పించింది ఈ ముద్దుగుమ్మ. ఈ అమ్మడు.. ఓటీటీ ప్లాట్ ఫామ్స్ పై సందడి చేసింది. వెబ్ సిరీస్ చేస్తూ సినీ ప్రియులను అలరించింది. కానీ ఇప్పుడు ఆ అంతగా స్క్రీన్ మీద కనిపించడం లేదు. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ చిన్నది రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. తాజాగా క్రేజీ ఫోటోలను పంచుకుంది. ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. కుర్రాళ్ళు కొంటె కామెంట్స్ చేస్తున్నారు.





## డిజిటల్ రైట్స్ సొంతం చేసుకున్న ప్రముఖ ఓటీటీ..

విక్టరీ వెంకటేష్ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఇటీవలే విడుదలై బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. సక్సెస్ ఫుల్ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా జనవరి 14న విడుదలై సూపర్ హిట్ సొంతం చేసుకుంది. ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా తెరకెక్కిన ఈ మూవీలో వెంకటేష్ మరోసారి తన నటనతో ఆకట్టుకున్నారు. తన కామెడీ టైమింగ్ తో ప్రేక్షకులచేత నవ్వులు పూయించారు. అలాగే వెంకటేష్ కు జోడిగా ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి హీరోయిన్స్ గా నటించారు. తొలి షో నుంచి సంక్రాంతికి వస్తున్నాం సినిమా సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకోవడంతో మూవీ టీమ్ మొత్తం ఆనందంలో తేలిపోతున్నారు. ఇప్పటికే ఈ సినిమా రూ. 300కోట్లకు పైగా వసూల్ చేసి నయా రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ సినిమా అన్ని ఏరియాల్లో మంచి కలెక్షన్స్ సొంతం చేసుకుంటుంది. ఈ సినిమాలో ముఖ్యంగా వెంకటేష్ తన కామెడీతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అలాగే ఐశ్వర్య రాజేష్ కూడా తన నటనతో అలరించింది. అనిల్ ఈ సినిమాతో మరో బ్లాక్ బస్టర్ ను తన ఖాతాలో వేసుకున్నారు. థియేటర్స్ లో హౌస్ ఫుల్ కలెక్షన్స్ తో దూసుకుపోతున్న ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి రానుంది. తాజాగా సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఓటీటీ రిలీజ్ కన్ఫార్మ్ అయ్యింది. సంక్రాంతికి వస్తున్నాం సినిమా డిజిటల్ రైట్స్ ను ప్రముఖ ఓటీటీ సంస్థ జీ 5 సొంతం చేసుకుంది. ఫ్యాన్సీ రేటు సంక్రాంతికి వస్తున్నాం సినిమా రైట్స్ ను జీ 5 కొనుగోలు చేసిందని తెలుస్తుంది. త్వరలోనే ఈ సినిమా ఓటీటీ రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేయనున్నారు. ఇక ఈ సినిమా నైజంలో నయా రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ సినిమా నైజాంలో దాదాపు 40 కోట్ల లాభం వచ్చిందంటూ మేకర్స్ అనౌన్స్ చేశారు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com